


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 31 ఆగస్టు 2025 పేజీలు 8


# పారిశ్రామిక సేవలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి




- ఈజ్ ఆఫ్ డూయింగ్, స్పీడ్ ఆఫ్ డూయింగ్‌లో జిల్లాను అగ్రగామిగా నిలపాలి
- అన్ని విధాలా మద్దతు.. పెద్దఎత్తున పెట్టుబడులతో ముందుకు రావాలి
- డీఐఈపీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్: పారిశ్రామిక రంగానికి సంబంధించి సమన్వయ శాఖలు అందించే అన్ని సేవలపైనా యూజర్లకు పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించాలని.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లోనూ జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జరిగింది. తొలుత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో వ్యాపార అనుకూల వాతావరణాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డీపీఐఐటీ) నిర్వహించే బీఆర్ఏపీ-2024 సర్వేపై పారిశ్రామిక వర్గాలకు అవగాహన కల్పించారు. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ర్యాంకింగ్స్ ఇచ్చే విధానాన్ని, పరామితులను క్షుణ్నంగా వివరించారు. మిగతా 2లో



# చేనేతకు చేయూత..

## వస్త్ర వైభవానికి ప్రతీక

- భారతీయ కళాత్మక నైపుణ్యానికి ఇండియన్ సిల్క్ గ్యాలరీ వేదిక
- సిల్క్ ఎక్స్‌పోను ప్రారంభించిన కేశినేని జానకీ లక్ష్మి

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 30, మేజర్ న్యూస్ :** భారతీయ సంప్రదాయాల్లో పట్టు వస్త్రాలు ప్రత్యేక ముద్రను సంతరించుకున్నాయని.. ఎంతోమంది కళాకారులు తమ కళా నైపుణ్యంతో రూపొందించిన పట్టు వస్త్రాలకు ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో వేదికైందని, నేతన్నలే నేరుగా అమ్మకాలు నిర్వహించడం ద్వారా బయటికంటే తక్కువ ధరకు వినియోగదారులకు అందుబాటులోకి వస్తున్నాయని కేశినేని జానకీ లక్ష్మి అన్నారు. కేంద్ర చేనేత, జౌళి శాఖ సహకారంతో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో ఆధ్వర్యంలో స్థానిక ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన సిల్క్ ఎక్స్‌పోను శనివారం పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకీ లక్ష్మి ప్రారంభించి పట్టు వస్త్రాల స్టాళ్లను తిలకించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వస్త్రాభిమానులను అలరించేలా ఏర్పాటుచేసిన ఎక్స్‌పోతో బెనారసి, పశ్చిమబెంగాల్ బొటిక్ ఐటెమ్స్, టస్సార్ కాంత, చందేరి, కోటా, రాజ్‌కోట్ పటోలా, గద్వాల్, కళంకారి, కాంచీపురం, వెంకటగిరి, ఉప్పాడ జాంధానీ.. ఇలా వివిధ కళాత్మక వస్త్రాలను ఒకే వేదికపై వినియోగదారులకు అందుబాటులోకి మిగతా 2లో...



# పిఏసిఏస్ నూతన కార్యాలయ భవనం ప్రారంభం

- లక్ష్మీపురం పిఏసిఏస్ నూతన ఛైర్‌పర్సన్‌గా నెక్కలపు ప్రమీలప్రమాణ స్వీకారం

తిరువూరు మేజర్ న్యూస్ : తిరువూరు మండలం లక్ష్మీపురంలో 23 లక్షల నిధులతో నిర్మించిన పిఏసిఏస్ నూతన కార్యాలయ భవనాన్ని కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. మిగతా 2లో...



## ఆక్వా పరిశ్రమలలో వ్యర్థజల శుద్ధీకరణ ప్లాంట్‌లను పరిశీలించిన కలెక్టర్ 6





లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం, పాల్పడే వారిపై

## కఠిన చర్యలు

వివరాలు 4 లో

(మొదటిపేజీ తరువాయి)




## పారిశ్రామిక సేవలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి



ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ర్యాంకింగ్‌ను మెరుగు పరిచేందుకు వీలుగా ప్రతి శాఖా తమశాఖ ద్వారా సేవలు పొందిన వారికి సింగిల్ విండో వ్యవస్థతో పాటు వివిధ ఆన్‌లైన్ సేవలు వంటివాటిపై పూర్తి స్థాయిలో అవగాహన పెంపొందించాలన్నారు. ముఖ్యమంగా కమర్షియల్ ట్యాక్స్, లేబర్ డిపార్టుమెంట్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, పరిశ్రమలు-వాణిజ్యం తదితర శాఖలు దీనిపై దృష్టిపెట్టాలన్నారు. వివిధ అనుమతులకు సంబంధించి ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 29 వరకు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా 2,958 దరఖాస్తులు రాగా 2,921 దరఖాస్తులు పరిష్కారమయ్యాయని, మిగిలిన వాటిని నిర్దేశ గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా వివిధ పారిశ్రామిక అభివృద్ధి విధానాల కింద పది క్లెయిమ్‌లకు రూ. 1.52 కోట్ల మేర పారిశ్రామిక ప్రోత్సాహకాలకు కమిటీ ఆమోదం తెలిపింది. పరిశ్రమల ఏర్పాటుకు అత్యుత్తమ వాతావరణం రాష్ట్రంలో ఉందని.. ఔత్సాహికులు పెద్దఎత్తున పెట్టుబడులతో ముందుకు రావాలన్నారు. 2025-26కు సంబంధించి పీఎంఈజీపీ, పీఎం విశ్వకర్మ పథకాల అమల్లో పురోగతిని కమిటీలో చర్చించి.. దరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించేందుకు, యూనిట్ల ప్రారంభానికి కలెక్టర్ లక్ష్మీశ దిశానిర్దేశం చేశారు. రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ పెర్ఫార్మెన్స్ (ర్యాంప్)కు సంబంధించి మండల ప్రధాన కేంద్రాల్లో షెడ్యూల్ ప్రకారం ఉద్యమ్ రిజిస్ట్రేషన్ వర్క్‌షాప్‌లను నిర్వహించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఆర్.వెంకటరావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కె.బాబ్జి, ఎల్‌డీఎం కె.ప్రియాంక, పీసీబీ ఈఈ పి.శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, పారిశ్రామిక అసోసియేషన్ల ప్రతినిధులు, సర్వీస్ యూజర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ నూతన కార్యాలయ భవనం ప్రారంభం





అనంతరం లక్ష్మీపురం పిఎసిఎస్ నూతన చైర్ పర్సన్ నెక్కలపు ప్రమీల, కార్యవర్గ సభ్యులతో నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం మాట్లాడుతూ కేంద్రంలో అమిత్ షా సహకార సంఘాల బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారని దానిలో భాగంగానే దేశంలోని అన్ని సొసైటీను కంప్యూటర్జేషన్ చేయటానికి అమిత్ షా పూనుకున్నారన్నారు. కృష్ణా సహకార సంఘంలో అన్ని సొసైటీలు కంప్యూటరైజేషన్ పూర్తి అయ్యి గ్రామీణ రైతులకు సేవ చేయటానికి మా సిబ్బంది సిద్ధంగా ఉన్నారని గ్రామీణ ఆర్థిక బలాన్ని తగ్గించటానికి సొసైటీలు ఎంతో దోహదపడుతున్నాయన్నారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ లక్ష్మీపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 80 ఏళ్ల నాటి చరిత్ర కలిగిన సంఘం కావడం సంతోషమని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. లక్ష్మీపురం సహకార సంఘంలో 1033 మంది సభ్యులు ఉన్న సొసైటీలో రాబోయే సంవత్సరానికి 80 ఏళ్ళు పూర్తి చేసుకొని సంబరాలకు సంసిద్ధం అవ్వాలని ఎమ్మెల్యే కొలిక్కిపూడి శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలియజేశారు.

# చేనేతకు చేయూత.. వస్త్ర వైభవానికి ప్రతీక







(మొదటిపేజీ తరువాయి)

తీసుకురావడం అభినందనీయమన్నారు. దేశ వ్యాప్తంగా 14 వీవింగ్ క్లస్టర్ల పరిధిలోని కళాకారుల చేతిలో రూపుదిద్దుకున్న అత్యద్భుతమైన డిజైన్లకు ఈ ప్రదర్శన చిరునామాగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్ కమ్ సేల్‌ను నగర వస్త్ర ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని కేశినేని జానకీ లక్ష్మి అన్నారు. ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో నిర్వాహకులు, సెంట్రల్ సిల్క్ బోర్డు విశ్రాంత డిప్యూటీ డైరెక్టర్ వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ గ్యాలరీ సెప్టెంబర్ 2వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని.. ఈ ప్రదర్శనకు పెద్దఎత్తున వస్త్ర ప్రియులు వస్తున్నారని.. 100 శాతం చేనేత వస్త్ర ఉత్పత్తులకు ఇది వేదిక అని తెలిపారు. వివాహాలు, దసరా, దీపావళి వంటి పండగల నేపథ్యంలో ఈ ప్రదర్శన నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటుందని పేర్కొన్నారు. దేశంలో ఒక్కో ప్రాంత కళాకారులది ఒక్కో అద్భుత శైలి అని.. అన్ని ప్రాంతాల కళాకారుల చేతిలో తయారైన వస్త్రాలను ఒకేచోట అందుబాటులో ఉంచడం ద్వారా ఆయా ప్రాంతాల నేత కళాకారులను ప్రోత్సహించడంతో పాటు వస్త్ర ప్రియులకు తక్కువ ధరల్లో మంచి వస్త్రాలను అందించేందుకు దోహదం చేస్తుందన్నారు. ఇలాంటి వస్త్రాలకు మద్దతివ్వడం ద్వారా మన ఘన చేనేత వైభవాన్ని భావి తరాలకు వారసత్వ సంపదగా అందించేందుకు వీలవుతుందని వై.శ్రీనివాసరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో బ్రాండ్ అంబాసిడర్ పి.దీపిక, మహిళా పారిశ్రామికవేత్త సజ్జా మంజుల తదితరులు పాల్గొన్నారు.







## కేశినేని జానకి లక్ష్మీ ప్రారంభించిన పాన్ ఇండియా జువెల్స్ గోల్డ్ ఎగ్జిబిషన్

**విజయవాడ మేజర్ న్యూస్:** నగరంలో ఏ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన పాన్ ఇండియా జువెల్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోల్డ్ ఎగ్జిబిషన్ ను ముఖ్యఅతి థులుగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సతీమణి బొండా సుజాత, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సతీమణి యార్లగడ్డ జ్ఞానేశ్వరి శనివారం ప్రారంభిం చారు. పాన్ ఇండియా జువెల్స్ నిర్వ హకురాలు సజ్జా అన్నపూర్ణ ఈ ముగ్గురికి ఘన స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం అనంతరం ప్రత్యేక డిజైన్లతో ఆకర్షి ణీయంగా తయారు చేసిన ఆభరణానలను వారు ఆసక్తి గా తిలకిం చారు. ఈ సందర్భంగా కేశినేని జానకీలక్ష్మీ మాట్లాడుతూ మహిళలకు బంగారు ఆభరణాలంటే ఎప్పుడూ ప్రత్యేకమైన ఇష్టం ఉంటుందన్నారు. కస్టమ ర్ల కు ఒకేచోట విభిన్న కలెక్షన్లను అందుబాటులో ఉండేలా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసిన నిర్వహకులకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పారిశ్రామిక వేత్త సజ్జా మంజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ఆదరణ తగ్గిపోతున్న తెలుగు భాషను మనందరం కలిసి బ్రతికించుకోవాలి

**పమిడిముక్కల మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఐనపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు మాట్లాడుతూ, నేడు ఆంగ్ల భాష పై ఉన్న మోజుతో, నానాటికీ ఆదరణ తగ్గిపోతున్న తెలుగు భాషను మనందరం కలిసి బ్రతికించుకోవాలని విద్యార్థులకు సూచించారు. తెలుగు భాషా కోవిదుడు, తెలుగు భాష గొప్పదనాన్ని నలుమూలలా వ్యాపింప చేయడానికి కృషి చేసిన వ్యక్తి గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని మనం జరుపుకుంటున్నామని విద్యార్థులకు తెలిపారు. తెలుగు ఉపాధ్యాయిని బుజ్జమ్మ మాట్లాడుతూ తెలుగు భాష అమ్మ భాష వంటిదని, అమ్మ ఎంత గొప్పదో తెలుగు భాష అంత గొప్పదని, మన మాతృభాష తెలుగులో విద్య నేర్చుకోవడం ద్వారా విషయాన్ని ఎక్కువగా అవగాహన చేసుకోవచ్చని, తద్వారా విజ్ఞానాభివృద్ధిని సాధించవచ్చని సూచించారు. రాష్ట్ర స్థాయిలో ప్రాథమిక తరగతులకు బోధిస్తున్న తెలుగు పాఠ్యపుస్తకాలను రచించడంలో తన వంతు పాత్ర పోషించిన, తెలుగు భాషా రచయిత్రి, పాఠశాల లోని ఉపాధ్యాయురాలు పూర్ణ చంద్రముఖి మాట్లాడుతూ తెలుగు భాష సరళమైన భాష అని, అందరికీ తేలికగా అర్థమయ్యే భాష అని, అన్ని భాషల్లోకి తెలుగు భాష గొప్ప భాష అని విద్యార్థులందరికీ బాగా అర్థమయ్యేలా ఉదాహరణలతో వివరించారు. పాఠశాలలో ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలుగు తల్లి పాత్రలో విద్యార్థిని అద్భుతంగా జీవించారు. తెలుగు భాష గొప్పతనాన్ని తెలిపే అనేక పద్యాలు సామెతలు, పొడుపు కథలు, విద్యార్థులు చదివి వినిపించారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటి చెప్పే అనేక పాటలకు విద్యార్థులు నృత్యాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ఆద్యంతం విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య పండుగ వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్, అర్జునరావు, ఏడుకొండలు, శ్రీరామ శర్మ, సత్యనారాయణ, కృష్ణ కిషోర్ తదితరులు, పాఠశాలలోని ఇతర సిబ్బంది పాల్గొన్నారు.





# గాంధీ సెంటర్ గణేష్ ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న వితరణ



నందిగామ, ఆగస్టు 30, మేజర్ న్యూస్ : పట్టణంలోని గాంధీ సెంటర్‌లో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుని మండపం వినాయక చవితి సందర్భంగా భక్తులను ఆకర్షిస్తోంది. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఈ గణేష్ మండపం సంప్రదాయ శోభతో, ఆకర్షణీయమైన అలంకరణలతో భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని అందిస్తోంది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ (తెదేపా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట శాసనసభ్యులు రామ్ రాజగోపాల్ (తాతయ్య) ఈ భారీ గణనాథుని మండపాన్ని దర్శించి, ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవినేని ఉమామహేశ్వరరావు గణపతి దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి ఆధ్యాత్మిక వాతావరణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు భక్తులలో ఆధ్యాత్మిక భావనలను, సామాజిక సామరస్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు చేసిన ఏర్పాట్లను అభినందిస్తూ, ప్రజలు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో ఈ ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడు అన్ని విఘ్నాలను తొలగించి, భక్తులకు సుఖసంతోషాలను ప్రసాదిస్తాడని, ఈ ఉత్సవాలు ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, ఐశ్వర్యాన్ని తెస్తాయని ఆకాంక్షించారు. జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ రామ్ రాజగోపాల్ (తాతయ్య) కూడా గణనాథుని దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, నందిగామ పట్టణంలో ఈ వినాయక చవితి ఉత్సవాలు భక్తులకు ఆనందాన్ని, ఆధ్యాత్మిక ఉత్తేజాన్ని అందిస్తున్నాయని, నిర్వాహకుల కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి స్థానిక భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు కొప్పాకుల(ఏవన్) శ్రీనివాసరావు, సరికొండ రాజు, సైదా, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, గణపతి దేవుని ఆశీస్సులు పొందారు.

## కొండపల్లిలో పర్యటించండి.. మంత్రి దుర్గేష్‌కు వినతి



జి.కొండూరు మేజర్ న్యూస్ : కొండపల్లి మున్సిపాలిటీలో పర్యాటక కేంద్రమైన కొండపల్లిలో పర్యటించాలని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కు జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, ప్రోగ్రామ్ కమిటీ నాయకులు పురమా సతీష్ కుమార్ కోరారు. ఈ మేరకు మంత్రి కందుల దుర్గేష్ ను జనసేన పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.పర్యాటక కేంద్రంగా ఉన్న కొండపల్లి ఖిల్లా, కొయ్య బొమ్మలు, పవిత్ర సంగమంవిశిష్టతను మంత్రికి వివరించారు. పర్యాటకులకు నచ్చేలా, మెచ్చేలా ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన మంత్రి దుర్గేష్ తప్పకుండా కొండపల్లిలో పర్యటించి అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.మంత్రిని కలిసిన వారిలో జనసేన పార్టీ మైలవరం మండల ఉపాధ్యక్షుడు పడిగల ఉదయ్, ప్రధాన కార్యదర్శి ఆకుతోట ఈశ్వర్, నాగరాజు తదితరులు ఉన్నారు.

## క్వారీల వద్ద అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న అధికారులు



కంచికచర్ల ఆగస్టు 30 మేజర్ న్యూస్ : పరిటాల పరిధిలో గల క్వారీల వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇంటి నిర్మాణాన్ని రెవిన్యూ అధికారులు అడ్డుకున్నారు. శనివారం క్వారీలు వద్ద అక్రమ ఇంటి నిర్మాణం జరుగుతుందనే సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు తక్షణమే క్వారిల వద్దకు వెళ్లి. నిర్మాణాలను పరిశీలించారు.ఎటువంటి అనుమతులు లేవని తేలడంతో నిర్మాణాన్ని నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్, విఆర్ఓ గౌస్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన




నాగాయలంక ఆగస్టు/30 మేజర్ న్యూస్ : కృష్ణాజిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన నున్న వికాస్ కాలేజీలో సబ్ జూనియర్ సాఫ్ట్బాల్ ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో నాగాయలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ బాలికలు,8 మంది విద్యార్థులు తమ ప్రతిభతో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు అలపర్తి సత్యనారాయణ తెలియజేశారు. మీరు సెప్టెంబర్ 21 22వ తేదీలలో విశాఖపట్నం జిల్లా వాల్తేరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపినారు.ఎంపికైన విద్యార్థులు, ఏనిమిదో తరగతి చదువుతున్న సబ్బినేని. ఉస్మిత, తొమ్మిదో తరగతి చదువుతున్న, పి. లీలాశ్రీ, జి.హాసిని పి.వల్లి శ్రీ, టి. తనూష ఎం.సిరి,ఎస్.మేఘన, ఎం.జ్యోతిరాణి అద్భుతమైన ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనందు న ఫిజికల్ డైరెక్టర్ గాజుల లక్ష్మీప్రసాద్ ఎస్ఎం సి చైర్మన్ ఒక్కపట్ల మారుతి అభినందనలు తెలిపినారు.

## నేరుగా సచివాలయ ఖాతాల్లో జమైన సెప్టెంబరు పెన్షన్లు



గుడ్లవల్లేరు ఆగస్టు 30 మేజర్ న్యూస్ : గుడ్లవల్లేరు మండల పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఆయా గ్రామ సచివాలయాల పెన్షన్ ఖాతాలలో జమ చేయబడ్డాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎండి ఇమ్రాన్ తెలిపారు. సెప్టెంబరు నెల వృద్ధాప్య, వితంతు, వికలాంగులు, ఇతర శ్రేణుల పింఛన్ మొత్తం 7015 పింఛన్ల మొత్తాలు సంబంధిత గ్రామ సచివాలయాల పెన్షన్ బ్యాంకు ఖాతాలలో జమ చేయబడ్డాయి. అలాగే గత నెలల్లో ఆగిన వికలాంగుల పింఛన్లు, అప్పీల్ చేసుకున్న వారందరికీ ఈ నెలలో చెల్లించబడతాయని ఎంపిడిఓ ఇమ్రాన్ తెలిపారు. సెప్టెంబరు 1వతేదీ సోమవారం ఉదయం 6.00 గంటల నుండి మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుంది. అన్ని రకాల పెన్షన్ల లబ్ధిదారులు తమ సచివాలయాల ద్వారా పింఛన్లు సులభంగా పొందవచ్చని ఎంపిడిఓ ఇమ్రాన్ తెలిపారు.

## రైతులకు యూరియా అందించాలి



పామర్రు మేజర్ న్యూస్: ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు అవుతున్నా సకాలంలో సక్రమమైన పద్ధతిలో యూరియా అందించకపోవడం రైతాంగం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, చేతకానితనం కనిపిస్తోందని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు విమర్శించారు. యూరియా, ఇతర కాంప్లెక్స్ ఎరువులు పిఏసిఎస్, రైతు సేవా కేంద్రాల ద్వారా వెంటనే అందించాలని కోరుతూ పామర్రు ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ గోపాలరావు కు శనివారం వినతి పత్రం అందించారు. డెల్టాలో వరి ఇప్పటికే చిరు పొట్ట దశలోకి వచ్చిందని, ఈ సందర్భంగా యూరియా వెయ్యకపోతే దిగుబడి తగ్గిపోతుందని ఆయన ఆందోళన చెందారు. యూరియా పిఏసిఎస్ లలో లేకపోవడం వలన బయట మార్కెట్లో ఎక్కువ రేటుకు కొనవలసి వస్తోందని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని యూరియా అందరికీ అందించాలని ఆయన డిమాండ్ చేశారు. యూరియా సొసైటీలకు వచ్చినా, అది సన్న, చిన్న కారు రైతులకు, కౌలు రైతులకు అందటం లేదని దీనితో బయట షాపుల వద్ద ఎక్కువ ధరకు కొనవలసి వస్తోందని, అంతేకాక అవసరం లేని ఎరువులు అంటగడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి కె. లక్ష్మణరావు, జువ్వలపూడి చందు, అశోక్, ప్రజా సంఘాల నాయకులు ఓ.గంగాధర్ ప్రసాద్, ఇంటి రాజు, కె. నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎంవి డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

విజయవాడ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకి చెందిన హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ పాఠశాలలో హెవీ మోటార్ వెహికల్ (హెచ్ ఎంవి) డ్రైవింగ్ శిక్షణకు ఎన్.టి.ఆర్ జిల్లాలోని షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ మహిళలు సెప్టెంబర్ 7వ తేది లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సి కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు షేక్ షాహిద్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తుకు లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్(ఎల్.ఎం.వి), హెవీ డ్రైవింగ్ లెర్నర్స్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ (ఎల్ఎల్ఆర్) పత్రాలను జత చేసి కృష్ణా జిల్లా కలెక్టరేట్‌లోని యస్.సి కార్పొరేషన్ కార్యాలయములో అందజేయవలసి ఉం టుందని, ఇతర వివరాలకు 96520 57244 నెంబర్‌ను సంప్రదించవచ్చునని జిల్లా ఎస్సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ షాహిద్ బాబు ఆ ప్రకటనలో తెలిపారు.



## విద్యార్థులు క్రమశిక్షణ పట్ల శ్రద్ధ వహించాలి

అవనిగడ్డ, మేజర్ న్యూస్ : విద్యార్థులు క్రమశిక్షణ పట్ల శ్రద్ధ వహించాలని డిఐఈఓ. సరళ కుమారి అన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు కళాశాలలో అడ్మిషన్ రికార్డులు ఆర్థిక లావాదేవీలు రికార్డులు అన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించి అధ్యాపకులు కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఉత్తీర్ణత శాతంలో మొదటి రెండవ స్థానంలో కొనసాగుతున్న ఈ కళాశాలను అదే స్థానంలో నిలవడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేయాలి అన్నారు. ప్రిన్సిపాల్ దొరబాబుకి అందరూ సహకరించాలని అంతా విద్య కుటుంబములాగా పనిచేసి కళాశాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ పట్ల శ్రద్ధ వహించాలని అధ్యాపకులు విధుల నిర్వహణలో అలసత్వం వహించవద్దని సూచించారు ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది అధ్యాపకులు సరళ కుమారిని ఘనంగా సత్కరించారు.

## దళిత వాడల్లో వినాయక చవితి పూజలు



అవనిగడ్డ, మేజర్ న్యూస్ : వినాయక చవితి పర్వదినాలను పురస్కరించుకుని విశ్వ హిందూ పరిషత్ పిలుపుమేరకు నియోజక వర్గంలోని దళిత వాడల్లో విశ్వహిందూ పరిషత్ ఏర్పాటుచేసిన చవితి పందిళ్ళలో పూజలు నిర్వహించారు. చవితి ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు అయిన శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న దళితవాడలో జరుగుతున్న పూజలను రాష్ట్ర ప్రాంత ఉపాధ్యక్షులు కృష్ణాజిల్లా ప్రభారి పల్నాటి వెంకటస్వామి నాయుడు కృష్ణా జిల్లా కార్యదర్శి వర్రే రాజశేఖర్ ప్రాంత సమరసత సహ ప్రముఖ్ లింగం బసవ శంకర్రావు మోపిదేవి ఖండ అధ్యక్షులు అర్జ ఏడుకొండలు పర్యటించి జరుగుతున్న పూజలను పరిశీలించి పలు సూచనలు చేశారు ఉదయం సాయంత్రం జరిగే పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని అదేవిధంగా నిమజ్జనం ఉత్సవం రోజున పోలీసు వారికి సహకరిస్తూ వారు సూచించిన ప్రదేశాలలో జాగ్రత్తలు తీసుకొని నిమజ్జనోత్సవం నిర్వహించాలని సూచించారు.

## దివిసీమ ప్రాంత ఆరాధ్యుడు మండలి వెంకటకృష్ణారావు



నాగాయలంక ఆగస్టు 30 మేజర్ న్యూస్ : దివిసీమ ప్రాంత ప్రజల ఆణిముత్యం జాతిరత్నం స్వర్గీయ మండల వెంకట కృష్ణారావు 27వ శతజయంతి వేడుకలు షిరిడి సాయిబాబా గుడి దగ్గర ఉన్న విగ్రహానికి టీ కొత్తపాలెం మాజీ సర్పంచ్, మెండు లక్ష్మణరావు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈరోజు జరిగిన శత జయంతి వేడుకలలో ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గుడివాక శివాజీ, ఏఎంసీ డైరెక్టర్ ఉప్పల ప్రసాద్, మాది వాడ అర్జునరావు, రే మాల బాబురావు, షేక్ జానీ, భోగి రెడ్డి బుజ్జి, తలశిల శివశంకర్,తలశిల. శివరామకృష్ణ, పెద్ద పాలెం సర్పంచ్, దున్న రాజేష్, బండ్రెడ్డి హరి, నిర్వహణ కమిటీ పెద్దలు మండలి అభిమానులు విచ్చేసి జయంతి వేడుకలు నిర్వహించినారు.

## అన్నదానానికి విరాళం అందజేసిన లంక లితీష్



జి.కొండూరు మేజర్ న్యూస్ : మైలవరంలోని ఎస్ టి కాలనీలోని ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహ మండపంలో నాలుగో రోజు తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా వినాయకుని విగ్రహ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయక చవితి నవరాత్రులలో నాలుగో రోజు లంక లితీష్ వినాయకుని పూజా కార్యక్రమంలో భక్తి శ్రద్ధలతో పాల్గొని,ఆ వినాయకుని ఆశీస్సులు ఈ రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో విగ్రహ కమిటీ మెంబర్లకు తన వంతుగా సహాయంగా 5000 /-రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమం తెలుగు యువత, విగ్రహ కమిటీ మెంబర్లు,భక్తులు పాల్గొన్నారు.



## బీటీ నాగేశ్వరరావు సేవలు అమూల్యం...

**విజయవాడ మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందమూరు ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ చేస్తున్న బీటీ నాగేశ్వరరావు విద్యార్థులకు, సమాజానికి అమూల్యమైన సేవలు చేశారని ప్రధానోపాధ్యాయులు మద్ది బాబు రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీ.టీ. నాగేశ్వరరావు అభినందన సభ నిర్వహించారు. ఎంతోమంది విద్యార్థులు నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాలు పొందడంలోనూ, నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్లు పొందటంలోనూ బీ.టీ. నాగేశ్వరరావు విశేష కృషిచేశారని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మాట్లాడుతూ భౌతిక శాస్త్రంలోని క్లిష్టమైన అంశాలను సైతం సులభమైన రీతిలో విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించేవారని తెలియజేశారు.విద్యార్థులకు విలువలు నేర్పించడంతోపాటు ఉజ్వలమైన భవిష్యత్తు కోసం మార్గనిర్దేశం చేశారని ప్రశంసించారు. అనంతరం పదవీ విరమణ చేసిన బి.టి నాగేశ్వరరావును దుశాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు కే. సత్యనారాయణ, గణేష్, లక్ష్మణరావు, యు.సుజేష్ణ, నాగమణి, ఏ.శ్రీనివాసరావు, లావణ్య, ఎస్.అజంతారాణి, దివ్య జ్యోతి, పి. ఆశ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్సిటీ విద్య సమాజానికి ఉపయోగపడాలి




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించినవారు సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపే వారిలా తయారవ్వాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ పిలుపునిచ్చారు. శనివారం కెయూ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యములో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఇండక్షన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇంజనీరింగ్ ను మంచి మార్కులతో పూర్తి చేయడమే కాకుండా మంచి నడవడికతో పూర్తిచేయడం ముఖ్యమన్నారు. ఇంజనీరింగ్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు కు నెల జీతం నలభై వేల నుండి నలభై ఐదు లక్షల వరకు ఉంటుందని నైపుణ్యం ను బట్టి ఆధారపడి ఉంటుందన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం లో చదువుతున్న వారికి రెండువందల శాతం ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఇంజనీరింగ్ డీన్ ఆచార్య వైకే సుందర కృష్ణ, శ్రీసత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర ఇంచార్జి కె. సాయి అరుణ, జిల్లా అధ్యక్షులు కె.చంద్రశేఖర్, శ్రీకాకుళం జిల్లా సమన్వయకర్త ఎం.జనార్ధనరావు, పలువురు సహాయ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగా ఆరోగ్య ప్రదాయిని...

### కెయూ ఉపకులపతి ఆచార్య కె. రాంజీ



**మచిలీపట్నం రూరల్ మేజర్ న్యూస్ :** యోగా సాధన వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భముగా శనివారం యోగా ద్వారా వ్యక్తిత్వ వికాసం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచ్ఛ్వాస, నిచ్వాస లో అధీనంలో ఉంటే మనస్సు అధీనంలో ఉన్నట్లేనని వివరించారు. విద్యార్థులు ముఖ్యంగా యువత యోగా సాధన చేయడం వల్ల భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం లో ఈ ఏడాది నుండి యోగాలో సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామ న్నారు. వికసిత భారత్ 2047 నోడల్ అధికారి డా ఎల్. సుశీల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి. బసవేశ్వరరావు, యోగా గురువు శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థుల చే యోగ ఆసనాలు నిర్వహించారు.

# పదవి విరమణ చెందిన సిబ్బందికి ఆత్మీయ వేడుకలు పలికిన జిల్లా ఎస్పీ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో ఎంతో నియమ నిబద్ధతతో పనిచేసి శనివారం పదవీ విరమణ చెందుతున్న సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు, జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో గల సమావేశ మందిరంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి నాయుడు, ఏ ఆర్ డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ రాఘవయ్య ఇతర పోలీసు అధికారుల, పదవి విరమణ చెందిన కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ, పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితం లో ఒక గొప్ప మైలురాయి. ఎన్నో సంవత్సరాలుగా ప్రజల రక్షణ కోసం,శాంతి భద్రతల పరిరక్షణకు చేసిన కృషి మరువలేనిది.ఇంత కాలం విశ్వసనీయంగా,నిజాయితీతో పనిచేసిన సిబ్బంది సంపూర్తి ఆరోగ్యంగా పదవి విరమణ చెందడం పొందడం ఒకవైపు గర్వకారణం కాగా, మరోవైపు విడిపోవాల్సి రావడం బాధాకరం అని తెలిపారు. పదవి విరమణ చెందినప్పటికీ మీరంతా పోలీస్ కుటుంబ సభ్యులేనని మీకు ఏ సహాయం కావాలన్నా ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామని తెలిపారు. రిటైర్మెంట్ తర్వాత కూడా ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ, వారి సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అలాగే ప్రస్తుత సిబ్బంది వారిని స్ఫూర్తిగా తీసుకొని మరింత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.పదవి విరమణ చెందుతున్న సిబ్బంది మాట్లాడుతూ, విరమణ పొందుతున్న సిబ్బంది కన్నీటి పర్యంతమై సహచరులతో వారి యొక్క జ్ఞాపకాలను పంచుకున్నారు. తమ ఉద్యోగ కాలంలో ఎదురైన అనుభవాలను, శాఖలో నేర్చుకున్న పాఠాలను అందరితో పంచుకున్నారు. పోలీస్ శాఖలో సేవ అనేది ఒక స్ఫూర్తిదాయకమైన జీవితం.మా ప్రయాణం విజయవంతమైందంటే అందులో సహచరుల మద్దతు, అధికారులు అందించిన మార్గదర్శకత కీలకం" అని భావోద్వేగంగా అన్నారు. అలాగే మా విధి నిర్వహణలో కుటుంబ సభ్యులు అందించిన సహకారం ఎన్నటికీ మర్చిపోలేనిదని వారందరికీ అందరు సమక్షంలో ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పదవీ విరమణ పొందిన వారికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు, మేమేంటో అందజేసి సన్మానించారు.

# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం, అందుకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం అని అందుకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ హెచ్చరించారు. శనివారం మచిలీపట్నంలోని జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్.డికే బాలాజీ, టెన్త్ ఎడిజే.బి.బాబు నాయక్,, కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, ఎన్జీవో కరెడ్ల సుశీల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.శర్మిష్ట, డాక్టర్ శ్రీనిధి పాల్గొన్నారు.ఈ సమావేశంలోపి సి పి ఎన్ డి టి అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లకు అనుమతులు ఇస్తూ తీర్మానం చేసినారు. ఐదు కొత్త రిజిస్ట్రేషన్లు, రెండు రెన్యువల్స్, ఐదు మోడిఫికేషన్ కొరకు దరఖాస్తుచేయగా వాటికి పర్మిషన్ ఇవ్వడం జరిగింది.లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరము కనుక అట్టి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును అని వారు హెచ్చరించారు.జిల్లాలో 94 స్కానింగ్ సెంటర్లు రిజిస్టర్ కాగా అందులో 19చోట్ల డెకాయ్ ఆపరేషన్ నిర్వహించటం జరిగిందనీ,. 42 స్కాన్ సెంటర్లు తనిఖీలు చేయడం జరిగిందని డి ఎం హెచ్ ఓ జిల్లా కలెక్టర్కు వివరించారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆశీల,వాటర్ ట్యాంకుల రగడ







**పెడన, మేజర్ న్యూస్ :** మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ కటకం నాగ కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ మేరకు తొలుత సమావేశం ప్రారంభంలో వైసిపి కౌన్సిల్ సభ్యుడు సిరివెళ్ల జయేష్ మాట్లాడుతూ పట్టణానికి చెందిన ఆశీల పాటలకు సంబంధించిన మైకు అనౌన్స్మెంట్ను మున్సిపల్ అధికారులు పట్టణంలో నిర్వహించారు కానీ ఆ మైకు అనౌన్స్మెంట్ చేసిన విధముగా ఆసీల పాట షరతులను మున్సిపల్ అధికారులు తుంగలో తొక్కారని దీనిపై సమాధానం చెబితేగాని కౌన్సిల్ సమావేశం నిర్వహించడం కుదరదని పట్టుబట్టారు. ఆశీల పాటకు సంబంధించిన రిజిస్ట్రేషన్ చేయించి చెక్కులు తీసుకోవాల్సి ఉండగా దీనిపై మున్సిపల్ అధికారులు మౌనం వహించటం ఏమిటని అధికారులను ప్రశ్నిస్తూ కోర్టులో ఉండగా రిజిస్ట్రేషన్ చేయవలసిన ఆస్తిని వారసులపై గిఫ్ట్ రిజిస్ట్రేషన్ ఎలా చేశారని ప్రశ్నిస్తూ దీనిపై వెంటనే నోటీసులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. దీనికి వెంటనే అధికారులు సమాధానం చెప్పకపోతే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. దీంతో మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే దానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ పై నోటీసులు ఇచ్చామని వెంటనే చేస్తామని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం ఎజెండాలో ఉన్న 9 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. సమావేశం చివరిలో జనసేన కౌన్సిల్ సభ్యురాలు పావని మున్సిపల్ కార్యాలయం నుండి వెళ్లే వాటర్ ట్యాంకులకు సంబంధించిన చలానాలు ఆగస్టు నెలలో ఎన్ని వచ్చాయో తనకు వివరణ కావాలని పేర్కొంది. దీంతో అధికారులకు దానికి సంబంధించిన చలానాలను ఆమెకు చూపించారు. దీనిపై పావని మాట్లాడుతూ ఇంకా కొన్ని ట్యాంకులు ఈ నెలలో వెళ్లాయని వాటికి చలానాలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించింది. ఆ ప్రశ్నపై మున్సిపల్ వైస్ చైర్పర్స్ కాజా మాట్లాడుతూ ఇటీవల స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కి సంబంధించిన వాటర్ ట్యాంక్ మున్సిపల్ కార్యాలయానికి వచ్చి చలానా చెల్లించకుండా వాటర్ తీసుకెళ్లిందని ఇదేమని ప్రశ్నిస్తే ఎమ్మెల్యే పి ఏ గారే చెప్పారని అధికారులు తమకు తెలియజేశారని వాట్సాప్ లో తీసిన వీడియోని కౌన్సిల్ హాలులో ప్రదర్శిస్తూ అందరికీ చూపించారు దీనిపై పావని సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. అనంతరం పావని మాట్లాడుతూ ఆర్టిఐ ఇన్ఫర్మేషన్ తప్పుగా ఇస్తున్నారని కమిషనర్ను ప్రశ్నించింది. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ ఉన్నది ఉన్నట్టుగా ఇచ్చామని తెలియజేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు కౌన్సిల్ సభ్యులు కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి





**విజయవాడ మేజర్ న్యూస్ :** విద్యార్థుల కేరింతలు .. ఆటపాటలతో విజయవాడ గాంధీనగర్‌లోని శారద జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం సాయంత్రం కళాశాల ఆవరణలో ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఉపాధ్యక్షుడు ఎస్.వి.వర ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని నిరంతరం కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిలోనూ అద్భుత శక్తి సామర్థ్యాలు ఉంటాయని వాటిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శారద కళాశాల విద్యతో పాటు విద్యార్థి సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఇంటర్ మొదటి సమత్సరం విద్యార్థులకు, సీనియర్ విద్యార్థులకు పరిచయం చేసేందుకు ఫ్రెషర్స్ డే ఏర్పాటు చేయగా అందరూ ఫ్రెండ్లీ వాతావరణంలో వేడుకలు జరుపుకున్నారని తెలిపారు. ఇటువంటి కార్యక్రమం విద్యార్థుల్లో చక్కటి స్నేహ భావం పెంపొందుతుందని పేర్కొన్నారు. శారద జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లుక్కా శ్రీధర్ మాట్లాడుతూ, శారద కళాశాల విద్యార్థులకు కమ్యూనికేషన్ పెంపొందించడంలో విశేషంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఏటా ఇంటర్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. వివిధ పోటీ పరీక్షల్లో కూడా శారద విద్యార్థులు చక్కని ప్రతిభతో గుర్తింపు తెచ్చుకోవడం కళాశాలకు గర్వకారణమన్నారు. కార్యక్రమంలో శారద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేశ్వర శర్మ, కోఆర్డినేటర్ సత్యానంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రెట్టించిన ఉత్సాహంతో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.

# గణేష్ మహోత్సవ వేడుకలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన టీడీపీ నేతలు





**నందిగామ, ఆగస్టు 30, మేజర్ న్యూస్:** గణేష్ మహోత్సవ వేడుకలను పురస్కరించుకొని నందిగామ పట్టణం పండుగ వాతావరణంతో కళకళలాడుతోంది. ప్రధాన వీధులు, మార్కెట్లు, సెంటర్లు అన్నిచోట్లా గణనాథుడి పందిళ్లు ఆకట్టుకునేలా అలంకరించబడి భక్తులను ఆకర్షిస్తున్నాయి. ప్రజలు కుటుంబ సమేతంగా విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఆనందంగా గణపతి నవరాత్రులను జరుపుకుంటున్నారు. ఈ సందర్భంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి కూటమి నేతలతో కలిసి పట్టణంలోని రైతుపేట,వాసవి మార్కెట్‌లో పలు గణేష్ పందిళ్లను సందర్శించారు. గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఘన స్వాగతం పలికిన కమిటీలు ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయం, వాసవి మార్కెట్ ప్రతినిధులు, గణపతి ఉత్సవ కమిటీ గాంధీ సెంటర్ సభ్యులు నేతలకు ఘన స్వాగతం పలికారు. పూలదండలు అలంకరించి నేతలను ఆహ్వానించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తుల ఉత్సాహం – పండుగ సందడి నేతల దర్శనంతో పందిళ్ల వద్ద భక్తులలో ఉత్సాహం వెల్లివిరిసింది. చిన్నా పెద్దా అందరూ పూజా కార్యక్రమాలలో పాల్గొని గణనాథుడి కృపలభించాలని ప్రార్థించారు. భక్తి, ఐక్యతకు ప్రతీక నందిగామలో గణేష్ మహోత్సవాలు భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని, వారి ఆర్థిక అవసరాలకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసాగా నిలుస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ లబ్ధిదారులకు అందజేశారు. ఇబ్రహీంపట్నం మండలంలోని 24 మందికి రూ.15,69,189లు, విజయవాడ రూరల్ మండలంలోని 11 మందికి రూ.5,40,302లు తాజాగా మంజూరయ్యాయి. మరొకరికి రూ.2.25లక్షల లెటర్ ఆఫ్ కెడిట్ (ఎల్.ఓ.సి) మంజూరైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 1096 మందికి రూ.8.29 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయినట్లు వెల్లడించారు. చెక్కులను, సీఎం చంద్రబాబు సందేశ పత్రాలను అందచేసిన అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ వారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మార్కెట్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణం



**నందిగామ, ఆగస్టు 30, మేజర్ న్యూస్:** పట్టణంలో గణపతి ఉత్సవ కమిటీ వాసవి మార్కెట్ ఆధ్వర్యంలో సింహాచల శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం శోభాయమానంగా జరిగింది. పట్టణ రథం సెంటర్‌లో వేద మంత్రాల నడుమ భక్తుల సందోహం మధ్య కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవాన్ని ప్రధాన అర్చకులు శ్రీమాన్ కే. సీతారామాచార్యులు, ఉప ప్రధాన అర్చకులు శ్రీమాన్ నృసింహాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. సహస్రనామార్చన, నీరాజనం, మంత్రపుష్పములు, లక్ష్మీనారాయణ సుదర్శన హోమం వంటి వైదిక కర్మలు ఘనంగా జరిగాయి. కదలి ఫలములు, పుష్పాలతో స్వామివారి అలంకారం భక్తులను ఆకట్టుకుంది. కళ్యాణ మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), శ్రీరామ్ చిన్నబాబు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మండల కృష్ణకుమారి, కూటమి నేతలు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు కూడా భక్తి శ్రద్ధలతో స్వామివారి కళ్యాణాన్ని వీక్షించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం వేద పండితులు ప్రముఖులను దృశ్యాలువాతో సత్కరించారు. వేద ఆశీర్వచనం చేసి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పెద్ద ఎత్తున హాజరై కళ్యాణం దర్శించుకున్నారు. గణపతి ఉత్సవాల మధ్య భాగంగా జరిగిన ఈ కళ్యాణ మహోత్సవం నందిగామ పట్టణాన్ని ఆధ్యాత్మిక ఉత్సాహంతో నింపింది. వేలాది మంది భక్తులు స్వామివారి కళ్యాణాన్ని వీక్షించి ఆధ్యాత్మికానందం పొందారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ ఏచూరి రాము, పెద్దిరాజు, విటల్, వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని ప్రారంభించిన టీడీపీ నేత చంద్రబోస్



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంటసాల మండలం తాడేపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని టీడీపీ సీనియర్ నాయకుడు పరుచూరి సుభాష్ చంద్రబోస్ శనివారం ప్రారంభించారు. కూచిపూడి కి చెందిన సిలికానాంధ్ర సంజీవని వైద్యాలయం, గ్రామ ప్రముఖులు, టీడీపీ నాయకుడు పరుచూరి సుభాష్ చంద్రబోస్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ ఏ ఆర్ కే శివప్రసాద్(ఎమ్మెస్ జనరల్ సర్జరీ), డాక్టర్ లిల్లీపాల్ (ప్రసూతి స్త్రీల వైద్యభాగం), డాక్టర్ శ్వేత (దంత వైద్యులు ), డాక్టర్ పవన్ కుమార్(ఆప్తమాలజిస్ట్) ఆధ్వర్యంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఏవో జొన్నలగడ్డ హనుమ కుమార్, హాస్పటల్ మేనేజర్ నిమ్మగడ్డ సత్య ప్రకాష్, పి ఆర్ ఓ తిరు గణేష్, టీడీపీ నాయకులు సూరపనేని శివరాం ప్రసాద్, యార్లగడ్డ వీరభద్రరావు, మొవ్వ శ్రీరామమూర్తి, అరవ పల్లి శేష బాపయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు




**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఉద్యమ్ రిజిస్ట్రేషన్ తీసుకొని సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ఉద్యం రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో నమోదు చేయడం కోసం జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఘంటసాల మండల పరిషత్ కార్యాలయంలో ఉద్యం రిజిస్ట్రేషన్ క్యాంప్ శనివారం నిర్వహించారు. జిల్లా పరిశ్రమలు కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ పి.ప్రదీప్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేంద్ర ప్రభుత్వం వారు సూక్ష్మ చిన్న పరిశ్రమల వృద్ధిలో భాగంగా రాంప్ ప్రోగ్రాం ద్వారా అందిస్తున్న వివిధ ప్రోత్సాహకాలను ఉపయోగించుకుని ఎంఎస్ఎంఈ సెక్టార్ అభివృద్ధి చెందాల్సిందిగా ఆకాంక్షించారు. ప్రభుత్వం వారు ప్రాధాన్యతా రంగంలోని ఎంఎస్ఎంఈలకు అందించే వివిధ రుణ సదుపాయాలు, సబ్సిడీల ద్వారా లబ్ధి పొందేందుకు ఉద్యమ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తప్పనిసరని కావున ప్రతి పారిశ్రామిక, వ్యాపారవేత్తలంతా తమ యూనిట్స్ కు సంభిందించి ఉద్యమ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ తప్పనిసరిగా పొందాలని సూచించారు. ఎంపీడీఓ డి.సుబ్బారావు, పరిశ్రమల ప్రోత్సాహక అధికారి వై.నాగేంద్ర పాల్గొని ప్రభుత్వం వారు అందించు సహకారం ఉపయోగించుకుని ప్రతి ఒక్కరు లబ్ధి పొందాలని సూచించారు. వ్యాపారస్తులు, అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్న గణపతి నవరాత్రి మహోత్సవాలు



**నాగాయలంక ఆగస్టు 30 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ ప్రసన్న గణపతి 68 వ, వినాయక నవరాత్రి వార్షిక మహోత్సవములు అత్యంత అత్యంత భక్తి శ్రద్ధలతో అనునిత్యము ధూప దీప నైవేద్యాలతో భక్తి పార వశ్యముతో హరికథలు పురాణము, భజన, కార్యక్రమాలతో వివిధ హారతులతో అలంకారాలతో ప్రసన్న గణపతి స్వామి వారికి అభిషేకాలు సుగంధ పరిమళ పుష్పాలతో అనునిత్యం భక్తుల సహాయ,సహకార ములతో,కార్యక్రమాలు జరుగుతున్నవి. విశేషము ఏమి అనగా రాష్ట్రంలో అత్యధిక దినములు సంస్కృత కార్యక్రమాలు, పూజలు జరుగు శ్రీ ప్రసన్న గణపతి స్వామి వారికి ధూప దీప నైవేద్యాలు భక్తులు భక్తి శ్రద్ధతో అత్యధిక రోజులు వినాయక చవితి నవరాత్రి మహోత్సవ ములు జరుగును. ఈరోజు ఉదయం 10 గంటలకు శ్రీ ప్రసన్న గణపతి స్వామి వారి గుడి వద్ద చిట్ట వెంకట అనుదీప్ వారి ధర్మపత్ని భాగ్యలక్ష్మి దంపతులచే పూజా కార్యక్రమం జరిగినది. అనంతరం సాయంత్రం, 3 గం: సమయములో కీర్తిశేషులు గంగు వెంకటకృష్ణారావు, తాత: నాంచారయ్య,నాయనమ్మ లక్ష్మీ నాంచారమ్మ, జ్ఞాపకార్థం గంగు. చంద్రశేఖర్ సహాయ సహకారముతో హరికథ శ్రీ సాయిరాం, భగ వతార్, కర్నూలు వారిచే హరికథ గానము చేసితిరి, భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో హరికథ గానం ఆలకించి పుల కించితివి.



## వినాయకుని మండపంలో ప్రత్యేక పూజలు

**పామర్రు మేజర్ న్యూస్:** పామర్రు టౌన్ కొరముక్కువానిపురంలో వినాయక చవితి వేడుకలలో భాగంగా ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద శని వారం తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహిం చారు. స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సోదరుడు వర్ల చైతన్య, పార్టీ నాయకులు దాలిపర్తి ప్రసాదరావు, మంతెన రామాంజనేయులు తదితరులతోపాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గణపతి మహోత్సవాలు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంటసాల మండలంలో గణపతి మహోత్స వాలు భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం తెదేపా సీనియర్ నాయకుడు పరుచూరి సుభాష్ చంద్రబోస్ తాడేపల్లి లోని దాసరివానిఎస్సీ కాలనీ, కొత్తపల్లిలోని ఎస్సీ కాలనీ, చిట్టూర్పు గౌడ పాలెంలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వర స్వామి విగ్రహాలకు విశేష పూజలు జరిపారు. దాసరి వాని ఎస్సీ కాలనీలో ఆలయ కమిటీ కమిటీ సభ్యులు పి అఖిల్,జి రమణయ్య, ఎన్ భాను ప్రకాష్, ఎం పవనచంద్ర ప్రసాద్, ఎం జానకి రామయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే కొత్తపల్లి ఎస్సీ కాలనీలో ఆలయ కమిటీ సభ్యులు వెంక టేష్, భానుచందర్, జి చంద్రశేఖర రావు, నరేష్,అనిల్ కుమార్, తదితరులు పరివేక్షించారు. అదేవిధంగా చిట్టూర్పు గౌడ పాలెం లోలుక్క శివ, బెజవాడ శ్రీను, రాజులపాటి నాగేశ్వరరావు, లుక్క లక్ష్మీనారాయణ,కొనకళ్ళ భార్గవ్ సాయి, లుక్క శ్రావణ్ కుమార్, లుక్కశ్రీను, లుక్క వాసు, వీరబాబు, కనకారావు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుల సమావేశంలో పూజారి రాజేష్



**నందిగామ, ఆగస్టు 30, మేజర్ న్యూస్:** విశాఖపట్నంలో జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నిర్వహించిన క్షేత్రస్థాయిలో పార్టీ కొరకు కష్టించి పనిచేసిన 25 పార్లమెంటరీ నియోజకవర్గాల జనసైనికులు, వీర మహిళలతో "సేనతో సేనాని" కార్యక్రమానికి నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ తరుపు నుంచి పార్టీ ఆది నుంచి పార్టీ అభివృద్ధి కొరకు, ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో పోరాడిన పనిచేసిన పూజారి రాజేష్ కి అవకాశం కల్పించారు. నియోజకవర్గ ముఖ్య నేత స్థానంలో తనకు అవకాశం కల్పించిన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని ఒక ప్రకటనలో పూజారి రాజేష్ తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రభుత్వ టీచర్లకు మాత్రమే అందజేయాలి



**తిరువూరు మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ దినోత్సవాని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు అందజేసే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రభుత్వ టీచర్లకు మాత్రమే అందజేయటం ఆనవాయితీగా వస్తుందని, ఎన్ టి ఆర్ జిల్లా ప్రవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ ప్రసిడెంట్ బి.శివ సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నీ లక్షలాదిగా వున్న ప్రవేటు టీచర్స్, లెక్చరర్స్ తమ జీవితాలను ధారపోసి ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటం జరుగుతుందని, కాబట్టి ప్రవేటు విద్యా సంస్థల్లో సవత్సరాలు తరబడి బొదన చేస్తూ సమాజ నిర్మాణంలో తమవంతు పాత్ర పోషిస్తూ అర్హత కలిగిన బొదనా నైపుణ్యాలు కలిగిన ప్రవేట్ టీచర్స్, లెక్చరర్స్ నీ కూడా ప్రభుత్వం ఈ సంవత్సరం నుండి ఎంపిక చేసి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేసి వారి కృషికి కూడా తగిన గుర్తింపును ఇవ్వాలని ఆయన కోరారు.

# ఆక్వా పరిశ్రమలలో వ్యర్థజల శుద్దీకరణ ప్లాంట్‌లను పరిశీలించిన కలెక్టర్



**పామర్రు మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పామర్రు మండలం కురుమద్దాలి గ్రామంలోని సంధ్య ఆక్వా ఎక్స్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, సామ్ ఆక్వా పరిశ్రమలను సందర్శించి వ్యర్థజల శుద్దీకరణ ప్లాంట్‌లను పరిశీలిం చారు. ఆయా పరిశ్రమలలో రొయ్యల ఉత్పత్తులను ప్రాసెస్ చేసేందుకు వినియోగించిన నీటిని తిరిగి సాంకేతిక పరిజ్ఞానంతో శుద్దీకరణ చేసే ప్రక్రియ ను పరిశీలించి అందుకు సంబంధించిన వివరాలను వారి నుండి అడిగి తెలుసుకున్నారు. రొయ్యలను కొనుగోలు చేసిన దగ్గర నుంచి వాటిని ప్యాకింగ్ చేసే వివిధ దశల వరకు వినియోగించిన నీటిని సాంకేతిక పరిజ్ఞానంతో శుద్ధి చేసి తిరిగి ఆ నీటిని పరిశ్రమ ఇతర అవసరాల కోసం వినియోగించుకుంటామని, అదేవిధంగా పరిశ్రమకు చెందిన వారి వరి పొలాలకు సైతం ఉపయోగించుకుంటామని కలెక్టర్ కు వివరించారు. ఈ క్రమంలో ఆయన శుద్ధికి ముందు, తర్వాత ఉన్న నీటిని పరిశీలించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక వస్త్రాలు, ఉపకరణాలు ధరించి సంధ్య ఆక్వా ఎక్స్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ యూనిట్ లో జరుగుతున్న రొయ్యల ఉత్పత్తుల ప్రాసెస్ ను ఆసక్తిగా పరిశీలించారు. రొయ్యలను ఒలిచి శుద్ధి చేసే దశ నుంచి ప్యాకింగ్ వరకు జరుగుతున్న వివిధ దశలను ఆసక్తిగా పరిశీలించారు. రొయ్యలను రైతుల నుంచి ఎంతకు కొనుగోలు చేస్తారు, ఏ ఏ దేశాలకు ఎగుమతి చేస్తారు, సమస్యలు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ తో పాటు కాలుష్య నియంత్రణ మండలి ఈఈ శ్రీనివాసరావు, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్, సంధ్య ఆక్వా ఎక్స్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ నరేంద్ర, సామ్ ఆక్వా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ సాంబశివరావు, పామర్రు మండల తహసిల్దార్ జి.రవికాంత్ తదితరులు ఉన్నారు.

# కార్మికులు ఐక్యంగా పోరాడాలి

**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** కార్మికులు ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఏ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు మండలంలోని సిఐటియు కార్యాలయం వద్ద శనివారం టీ విజయలక్ష్మి అధ్యక్షతన సిఐటియు మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రం లోని మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ తీసుకు వచ్చి కార్మికుల కు ఏ హక్కులు లేకుండా చేసింది అని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటీకరణ చేస్తూ, ప్రజల పై భారాలు వేస్తుంది అని అన్నారు.. లేబర్ కోడ్ లు రద్దు కోసం, ప్రవేటీకరణ కి వ్యతిరేకంగా, కనీస వేతనాలు సాధన కోసం కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి, ఎన్ సి హెచ్ సుప్రజ మాట్లాడుతూ ప్రభుత్వ స్కీముల్లో పని చేసే అంగన్వాడీ, ఆశ, వివో ఏ మధ్యాహ్న భోజన కార్మికులు స్కూల్ స్వీపర్ల కి కనీస వేతనాలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్స్ సాధన కోసం కార్మికులని ఐక్యపరిచి సంగటిత పోరాటాలు చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిఐటియూ జిల్లా నాయకులు వెంకటేశ్వరావు మాట్లాడారు. మహాసభ అనంతరం నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా



జెట్టి వెంకటేశ్వరావు, కో కన్వీనర్లు గా విజయలక్ష్మి, లక్ష్మి, పద్మ, పంబి వెంకటేశ్వరావు తో పాటు 10 మందిని కమిటీ సభ్యులు గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో మహిళా సంఘం నాయకులు ఆళ్ల ఉమాదేవి, పంబి శ్రావణి, రాజీ, జ్యోతి, మాధవి, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించాలని ధర్నా



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి ఆళ్ల అమ్మి రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సీజన్లో మండలంలో రైతులకు ప్రత్తి,మొక్కజొన్న, మిర్చి తదితర పంటలు మొత్తం 25 వేల ఎకరాలు సాగుచేస్తున్నారని ఎకరానికి 2 కట్టలు చొప్పున, 50 వేల యూరియా బస్తాలు అవసరం కాగా, అర కొరగా సరఫరా చేస్తున్నారన్నారు. వ్యవసాయ అధికారి, బ్లాక్ మార్కెట్ తరలించి రైతులు కు అందకుండా చేశారన్నారు. సీజన్ లో యూరియా అందకపోవడంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురయ్యారన్నారు. సరఫరా చేసిన యూరియాను మండల వ్యవసాయ శాఖ అధికారి 35 టన్నుల యూరియాను మార్కెట్ యార్డ్ ద్వారా రైతు సేవా కేంద్రాలకు కోపరేటివ్ సొసైటీల ద్వారా రైతులకు ఇవ్వాల్సి ఉండగా రైతులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ప్రైవేటు డీలర్లకు పక్కదారి పట్టించారన్నారు. రైతులు యూరియా కట్టను ప్రభుత్వ ధర ప్రకారం 260 రూపాయలు నిర్ణయించగా ప్రైవేటు డీలర్ల దగ్గర గత్యంతరం లేక 300 నుండి 400 రూపాయలు వరకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులకు అందాల్సిన యూరియాను పక్కదారి పట్టించిన ప్రభుత్వ అధికారిపై వెంటనే విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ధర్నా లో కౌలు రైతు సంఘం నాయకులు పానేం ఆనందరావు, సిఐటియు నాయకులు జెట్టి వెంకటేశ్వరరావు,బొమ్మిన శ్రీను, సుందరయ్య, టి లక్ష్మయ్య,కేవల,జి నారాయణ,యోహాను, మల్లిఖార్జునరావు, రాము, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**గన్నవరం, ఆగస్టు 30, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపి వేయబడును. ఆదివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీసిపిడిసిఎల్ గుణదల కార్యనిర్వా హక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు ఎమ్మార్వో ఆఫీస్ ఏరియా, సొసైటీ పేట, గాంధీ బొమ్మ సెంటర్, గౌడ్ పేట, గవర్నమెంట్ హాస్పటల్ ఏరియా, వీనస్ బజార్, శాంతి థియేటర్ ఏరియా, పాత టీడీపీ ఆఫీస్ ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార విని యోగదారులు, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

## వినాయక రావుకు విప్ తంగిరాల సౌమ్య పరామర్శ



**నందిగామ, మేజర్ న్యూస్ :** మండలంలోని చందాపురం గ్రామంలో శనివారం నాడు కూటమి నేతలతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పర్యటించారు. ఈ మేరకు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదానికి గురై కుడి కాలు శాస్త్ర చికిత్స అనంతరం ఇంటిలో విశ్రాంతి తీసుకోనుచున్న కొండబోలు వినాయకరావు ని వారి స్వగృహంలో కలసి పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన బార్ పాలసీ 2025-28 లాటరీ ద్వారా బార్ల కేటాయింపు





**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు సం.ల కాలానికి (01.09.2025 నుండి 31.08.2028 వరకు) ప్రకటించిన కొత్త బార్ పాలసీలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో సాధారణ కేటగిరీ విభాగంలో 130 బార్లు, గీతాకులాల వారికి ప్రత్యేకంగా 10 బార్లు కేటాయించడం జరిగింది. విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో గల శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ముందే ప్రకటించిన విధంగా శనివారం ఉదయం 8.00 గం. నుంచే బార్ల కేటాయింపు ప్రక్రియ ప్రారంభం అయ్యింది. ప్రొహిబిషన్ & ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్, విజయవాడ టి. శ్రీనివాసరావు, జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు, అందరు దరఖాస్తు దారుల సమక్షంలో ఎన్టీఆర్ జిల్లా గౌరవ కలెక్టర్ జి. లక్ష్మిశచే లాటరీ విధానం లో పారదర్శకంగా బార్లు కేటాయించారు. ఓపెన్ కేటగిరీలో ప్రకటించిన 130 బార్లకు గాను 75 బార్లకు మాత్రమే మొత్తం 262 దరఖాస్తులు వచ్చాయి. 55 బార్లకు ఒక్క అప్లికేషన్ కూడా రాలేదు. వీటిలో నిబంధనల ప్రకారం కనీసం 4 దరఖాస్తులు వచ్చిన 62 బార్ల కేటాయింపు లాటరీ ద్వారా జరిగింది. ఓపెన్ కేటగిరీలో ఒక బార్ కి రెండు దరఖాస్తులు, మరో 12 బార్లకు ఒక్కొక్కటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ఇలా నాలుగు కంటె తక్కువ దరఖాస్తులు వచ్చిన బార్లకు మరలా లాటరీ ద్వారా కేటాయించడానికి ఇదే నోటిఫికేషన్ గడువు పెంచడం జరుగుతుంది. ఒక్క దరఖాస్తు కూడా దాఖలు కాని 55 బార్లకు ఎక్సైజ్ కమీషనర్ ఆదేశాల ప్రకారం మరోమారు ఫ్రెష్ నోటిఫికేషన్ జారీ చేస్తారు. గీత కులాల వారి కేటగిరీలో మొత్తం నోటిఫై చేసిన 10 బార్లకు గాను అన్ని బార్లకు కలిపి 104 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా గెజిట్ నెంబర్లు 6,7 లకు 13 చొప్పునబీ అత్యల్పంగా గెజిట్ నెం. 10 బార్ (కొండపల్లి)కి 6 అప్లికేషన్స్ వచ్చాయి. గీత కులాల వారికి కూడా గెజిట్ సీరియల్ నెంబరు ప్రకారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మిశ పారదర్శకంగా లాటరీ తీసి విజేతలకు బార్లను కేటాయించారు., ఈ పది బార్లకు లాటరీ ద్వారానే మరో ఇద్దరు వ్యక్తులను రిజర్వుడ్ 1, రిజర్వుడ్ 2 గా నిర్ణయించారు. విజేతలైన దరఖాస్తుదారులు అందరూ నిర్ణయించిన సాంవత్సరిక లైసెన్సు ఫీజులో 6వ వంతు సొమ్ము ఈరోజు ప్రభుత్వానికి చలానా రూపంలో చెల్లించాలి. 01.09.2025 నుండి నూతన బార్ విధానం అమలులోకి వస్తుంది.

# నేడు వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్

**కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టోర్నమెంట్**

**ఫైనల్ మ్యాచ్ లో తలపడనున్న 11 బుల్లెట్స్ జమ్మవరం టీమ్ వర్సెస్ కింగ్ ఆఫ్ బోడవాడ జమ్మవరం యూత్**

**జమ్మవరం గ్రామంలో జిల్లా పరిషత్ స్కూల్ గ్రౌండ్ లో ఫైనల్ మ్యాచ్**

**టోర్నమెంట్ విజేతకి రూ.10,116 నగదు పురస్కారం, రన్నర్స్ జట్టుకి రూ.7,116 లు**

**టోర్నమెంట్ లో పాల్గొన్న 20 టీమ్ లకు క్రికెట్ జట్లకు క్రికెట్ కిట్లు అందజేత**

**ముఖ్యఅతిథులుగా హాజరు కానున్న ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్**

విజయవాడ మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ గల క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేందుకు కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఏర్పాటు చేసిన వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆగస్టు 31వ తేదీ ఆదివారం నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం జమ్మవరం గ్రామంలో జిల్లా పరిషత్ స్కూల్ గ్రౌండ్ లో జరగనుంది. ఈ ఫైనల్ మ్యాచ్ లో 11 బుల్లెట్స్ జమ్మవరం టీమ్ వర్సెస్ కింగ్ ఆఫ్ బోడవాడ జమ్మవరం యూత్ జట్లు తలపడనున్నాయి. ఈ మేరకు ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయం నుంచి ఎన్.ఐ.ఆర్.డి ఎన్టీఆర్ జిల్లా కో ఆర్డినేటర్ జి.వి.నరసింహారావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. వికసిత్ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ మ్యాచ్ ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. మ్యాచ్ అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం వుంటుందన్నారు. ఈ , ముఖ్యఅతిధులుగా హాజరయ్యే కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభిస్తారని, ఎంపీ కేశినేని శివనాథ్ , ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ విజేతలకు బహుతులు ప్రధానం చేస్తారని వివరించారు. వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతకు రూ.10,116 లు, రన్నర్స్ జట్టుకి రూ.7,116 లు నగదు పురస్కారం అందజేయనున్నట్లు వివరించారు. విజేతలతో పాటు ఈ టోర్నమెంట్ లో ఆడిన 20 క్రికెట్ జట్ల కు ఎంపీ కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో టీమ్ కి ఒక క్రికెట్ కిట్ అందజేయనున్నారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు ఎంపీ కేశినేని శివనాథ్ గ్రామల పునర్వికాసం కోసం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వికసిత్ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపీ కేశినేని శివనాథ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలం దించి శనివారం పదవీ విరమణ చేసిన 6 మంది పోలీస్ అధికారులను పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి. సరిత, ఇతర పోలీస్ అధికారులతో కలిసి సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేసిన అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ట్రాఫిక్ వింగ్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు, ఏ.వి.ఎల్. ప్రసన్న కుమార్, టాస్క్ ఫోర్స్ సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు బి.కృష్ణ మోహన్, 3వ ట్రాఫిక్ పి.ఎస్.డి. అస్సిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు నయోమి, సి.ఏ.ఆర్ అస్సిస్టెంట్ రిజర్వ్ సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు, కే.కోటేశ్వరరావు, సి.సి.ఆర్.బి హెడ్ కానిస్టేబుల్ ఆర్.శివ కృష్ణ, సి.ఏ.ఆర్అస్సిస్టెంట్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ వై.డేవిడ్ రాజు పదవీవిరమణ పొందారు. ఈ సంధర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పధవీ విరమణ చేస్తున్న అధికారులంధరికి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాధములు తెలియజేశారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్క అధికారిని, వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి వారి యోగక్షేమాల గురించి తెలుసుకున్నారు. పధవీ విరమణ చేసిన అధికారులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు 24 గంటలూ ఉద్యోగ వీధి నిర్వహణలో బాగంగా చాలా బిజీగా గడిపారు. ఇప్పటి నుండి ఒక్కసారిగా ఖాళీ అయితే చాలా ఇబ్బందిగా ఉంటుంది కనుక అధ్యాత్మిక పరంగా వెళ్లడమో లేధా ఏదో ఒక వ్యాపకం చూసుకోవాలి అని అన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యం అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలని తెలియజేశారు. అనంతరం పధవీ విరమణ చేసిన అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి.సరిత, క్రైమ్ డి.సి.పి. కె. తిరుమలేశ్వర రెడ్డి, ఎ.ఓ. సునీత, క్రైమ్ ఏ.డి.సి.పి. ఎం. రాజారావు, ఆర్.ఐ. శ్రీనివాసరావు, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు, అధికారులు, ట్రాఫిక్ అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దసరా శరన్నవరాత్రి మహోత్సవాల ఏర్పాట్లను స్వయంగా నడుచుకుంటూ పరిశీలించిన సీపీ













**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఇతర పోలీస్ అధికారులతో కలిసి దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంతమైనవాతావరణంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా భక్తులు అందరూ ఆనందోత్సవాలతో శాంతి భద్రతల మధ్య ప్రశాంతమైన వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయబోవు భద్రతా ఏర్పాట్లలో భాగంగా వినాయ టెంపుల్ వద్ద నుండి ఏర్పాటు చేస్తున్న క్యూలైన్స్‌లను శనివారం నడుచుకుంటూ పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు సలహాలు అందించారు. ఈ నేపథ్యంలో నగర పోలీస్ కమీషనర్, ఇతర పోలీస్ అధికారులతో కలిసి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు కోసం క్యూలైన్స్ లలో స్వయంగా నడుచుకుంటూ వెళ్లి ఏ ఏ ప్రదే శాలలో బారిగేటింగ్ చెయ్యాలి, హోల్డింగ్ చేయాలి, హోల్డింగ్ ప్రదేశాల వద్ద భక్తులు లోనికి వెళ్ళడానికి బయటకు రావడానికి ఏర్పాటు చేయు మార్గాల వద్ద చేయు ఏర్పాట్లపై తగు సూచనలు చేశారు. అదేవిధంగా దర్శనం అనంతరం భక్తులు వెళ్లు మార్గాలను పరిశీలించి, ఎక్కడా ఇబ్బందులు లేకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుతో పాటు పశ్చిమ జోన్ ఇన్ ఛార్జ్ డి.సి.పి. జి.రామకృష్ణ, పశ్చిమ ఏ.సి.పి. దుర్గారావు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ గురుప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు రూ.64వేలు ఆర్థిక సహాయం అందజేసిన గద్దె క్రాంతి కుమార్



**విజయవాడ మేజర్ న్యూస్ :** మాచవరం డౌన్ రెండో డివిజన్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం శనివారం ఉదయం సేవా కార్యక్రమాలకు వేదికైంది. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తనయుడు గద్దె క్రాంతి కుమార్ పేదల పక్షాన ముందుకు వచ్చి రూ.64 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆకువీడు సుదీప్ అనే విద్యార్థి స్కూల్ ఫీజు నిమిత్తం రూ.24 వేల రూపాయలు సహాయం అందించారు. అలాగే, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన పార్టీ కార్యకర్త భాస్కరరావు కుటుంబంలోని ఇద్దరు పిల్లల విద్య కోసం రూ.30 వేల రూపాయలు అందజేశారు. తమ్మిశెట్టి మల్లేశరి ఇంటి పైకప్పు మరమ్మత్తులకు మరో రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా డివిజన్ టీడీపీ అధ్యక్షులు దాసరి గాబ్రియేలు మాట్లాడుతూ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఎప్పుడూ పేదల పక్షపాతిగా నిలిచి, వారి కష్టాలను తన ఇంటి సమస్యలుగా భావించి అండగా నిలుస్తారన్నారు. పేదల పట్ల చూపించే మానవతా దృక్పథమే ఆయన ప్రత్యేకత అన్నారు. అదే మార్గంలో ఆయన తనయుడు గద్దె క్రాంతి కుమార్ కూడా పేదలకు తోడుగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందించడం గర్వించదగిన విషయం" అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేసే గుణం గద్దె రామమోహన్‌కు ఉందని, తండ్రిలోని గొప్ప లక్షణాలు క్రాంతి కుమార్‌లో కూడా కనిపిస్తున్నాయన్నారు. తూర్పు నియోజకవర్గానికి ఇలాంటి సేవా దృక్పథం కలిగిన నాయకులు లభించడం ప్రజల అదృష్టమని, భవిష్యత్తులో క్రాంతి కుమార్ కూడా తన తండ్రి బాటలో నడిచి మంచి ప్రజానాయకుడిగా ఎదగాలని తాము ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. పేదల సమస్యలు తెలుసుకొని, తక్షణం స్పందించి సాయం అందించడంలో గద్దె క్రాంతి చూపుతున్న చురుకుదనం అందరికీ ఆదర్శం కావాలని వారు అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో ఎవరికైనా కష్టం వచ్చినప్పుడు తొలుత తోడుగా నిలబడేది గద్దె రామ్మోహన్ అని, ఇప్పుడు అదే బాటలో క్రాంతి కుమార్ కూడా ముందుకు రావడం ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, నివాసం, ఉపాధి వంటి ప్రాథమిక అవసరాలకు ఆర్థికంగా బలహీనులైన కుటుంబాలకు ఈ సహాయం కొండంత ధైర్యాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి ఏఎంసి డైరెక్టర్ సుగసాని రత్నశ్రీ కృష్ణప్రసాద్, దోమకొండ రవి, షకీలా బేగం, నాలం నరేంద్ర, నాగూల్ మీరా, దేవరపల్లి ఆంజనేయులు, పడాల గంగాధర్, తెలిసిన సురేష్, వెల్లంకి సుధాకర్, ఎలమంచిలి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మేజర్ ఔట్ ఫాల్ డ్రైనలలో డీసిల్టింగ్ పూర్తి చేయండి





**విజమవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్:** మేజర్ ఔట్ ఫాల్ డ్రైనలలో డీసిల్టింగ్ పూర్తి చెయ్యాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం తన పర్యాటనలో భాగంగా వన్ టౌన్, నైజాం గేట్, కృష్ణవేణి క్లాత్ మార్కెట్, కబేళ, హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రాంతాలని పర్యటించి మేజర్ ఔట్ ఫాల్ డ్రైన్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మేజర్ ఔట్ ఫాల్ డ్రైన్లలో ఎటువంటి వ్యర్థాలు ఉన్న వెంటనే తీసివేయాలని, కృష్ణవేణి మార్కెట్ వద్ద ఉన్న ఔట్ ఫాల్ డ్రైన్లలో వెంటనే ఎస్కలేటర్‌ను అమర్చి అక్కడున్న వ్యర్థాలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి ఔట్ ఫాల్ డ్రైన్ల వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేసి దానికి ఒక గేటును ఏర్పాటు చేసి నాలా మాన్‌తో ఎప్పటి కప్పుడు పూడికలు తీసేటప్పుడు గేట్‌ని ఓపెన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కబేళ పరిశీలించి, జంతు వ్యర్థాలను సక్రమంగా నిర్వహణ చేయాలని, జంతు వ్యర్థాలతో సంపద సృష్టించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీ అన్న క్యాంటీన్ పరిశీలించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని వారికి అనుగుణంగా అన్న క్యాంటీన్లో మెరుగైన వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు వాళ్ళ అభిప్రాయా న్ని తెలుసుకుంటూ వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వినాయక చవితి పర్వదినాలలో భాగంగా శనివారం అధిక సంఖ్యలో గణేష్ నిమజ్జనాలకు భక్తులు సిద్ధమయ్యారు. చవితి ఉత్సవాల్లో భాగంగా ఒకపక్క గణనాథుడికి భక్తులు పూజలు నిర్వహిస్తుంటే మరోపక్క గణనాథులను భక్తులు నిమజ్జనం చేస్తున్నారు. చవితి ఉత్సవాల్లో భాగంగా ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన గణనాథుడు, ఆరవ వార్డులోని శారదా యూపీ స్కూల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహాలతో పాటు పలు ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వినాయక చవితి పందిళ్ళలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను ఆయా కమిటీల ఆధ్వర్యంలో తీన్మార్ డప్పుల కోలాటాలతో కోలాహలంగా ఊరేగిస్తూ కృష్ణా నదిలో నిమజ్జనం చేస్తున్నారు. మరోపక్క చవితి పందిళ్లలో పూజలు భారీ స్థాయిలో జరుగుతున్నాయి చిన్నారులు ఏర్పాటు చేసిన గణనాథుని ఉత్సవాలలో భాగంగా గీతా మందిరం ఆలయ అర్చకులచే ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పాత ఇండియన్ బ్యాంకు లో ఏర్పాటు చేసిన గణనాథుడికి మొబైల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేస్తున్నారు. మండలి పురంలో ఏర్పాటుచేసి గణేష్ మండపం వద్ద 3 వేల మందికి అన్నసంతర్పణ చేశారు.మూడవ వార్డులోని బిజెపి నేత భోగాది చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చవితి పందిట్లో భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు. గణనాథుల ఊరేగింపులలోనూ విగ్రహాల నిమజ్జన సమయంలోను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవనిగడ్డ పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.



## ఎంపీ కేశినేనిని మర్యాదపూర్వకంగా కలిసిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్మ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నాదెండ్ల బ్రహ్మంచౌదరి శనివారం గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో ఎంపి కేశినేని శివనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాదెండ్ల బ్రహ్మంచౌదరి ను ఎంపీ కేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించి కొండపల్లి బొమ్మను బహుకరించారు. ఆ తర్వాత కాసేపు వీరిరువురు రాష్ట్ర రాజకీయాలపై పలు అంశాలు చర్చించుకున్నారు.

## వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**విజయవాడ మేజర్ న్యూస్ :** తొలిపూజలు అందుకునే వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై వుండాలని ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి కేశినేని జానకి లక్ష్మీ అన్నారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం కేశినేని జానకి లక్ష్మీ పశ్చిమ నియోజకవర్గం 42 వ డివిజన్ పరిధిలోని లలితా నగర్‌లో శ్రీ విఘ్నేశ్వర సేవా సమితి వినాయక చవితి పందిరిలో వినాయకుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ విఘ్నేశ్వర సేవా సమితి నిర్వహకులు, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య తో పాటు కమిటీ సభ్యులు కేశినేని జానకి లక్ష్మీ కి ఘన స్వాగతం పలికారు. పూజ కార్యక్రమం అనంతరం వేద పండితులు అందించిన తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నెలకుర్తి వెంకట్రావు, డివిజన్ అధ్యక్షులు పత్తి నాగేశ్వరావు, చిన్న సుబ్బయ్య సూరబీ బాలు, ప్రధాన కార్యదర్శి పత్సవ మల్లికర్జున, తెలుగు యువత పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షుడు ఆర్ మాధవ, కాకొల్లు సురేష్, తాడికొండ సాయి, సుమలత, పద్మజ, మువ్వా విజయ శ్రీ, ఎస్.డి అలీ, నాజీబ్, విత్తం శివ కుమార్, సుధాకర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు డ్రైనేజీ పూడికతీత

సూర్యఎఫెక్ట్



**కంచికచర్ల ఆగస్టు 30 మేజర్ న్యూస్ :** బాధ్యతారాహిత్యానికి బ్రాండ్ కంచికచర్ల గ్రామపంచాయతీ అనే శీర్షికన ఈనెల 22న **నేటి దినపత్రిక సూర్య**లో వచ్చిన కథనానికి స్థానిక పంచాయతీ వారిలో చలనం కలిగింది. సుమారు దశాబ్ద కాలం తర్వాత డ్రైనేజీ పూడికతీత పనులు శనివారం మొదలుపెట్టారు. స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రోడ్లో గత నెల రోజుల పైబడి నుండి దుర్వాసన వెదజల్లే నీరు పారుదల కావడం గమనారకం. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్లో పాదచారులు ద్విచక్ర వాహనదారులు నాన ఇబ్బందులు పడ్డారు. ఎట్టకేలకు డ్రైనేజీ పూడికతీత పనులు ప్రారంభించే సరికిఈ ప్రాంత వాసులు,రాకపోకలు నిర్వహించేవారు ఊపిరి పీల్చుకున్నారు.


**విలేకరులు కావలెను**

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, మైలవరం, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999